TELTEL/12233

# మన ప్రజా ప్రతినిధి

దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 37 శనివారం, నవంబర్ 30 2024, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665

7382566600

## ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి

- పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం
- పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
- పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుంది
- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది
- పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు
- ఈవీఎంలపై పలు అనుమానాలు ఉన్నాయి
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ, నవంబర్ 29:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన

వివరాలు 2లో

## మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు
- ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్
- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ




## పెరిగిన చలి తీవ్రత

- న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు



**/హైదరాబాద్, నవంబర్ 29:** రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9,

వివరాలు 2లో

## ప్రారంభానికి సిద్ధమైన చర్లపల్లి రైల్వే స్టేషన్

- రూ. 428 కోట్లతో స్టేషన్ అభివృద్ధి
- 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్
- నేటి నుంచే ప్రయాణికులకు అందుబాటులోకి..



**హైదరాబాద్, నవంబర్ 29:** అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ.428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను నేడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నారు. దీంతో నేటి నుంచే ఇది ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు తోడు.. మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. వాస్తవానికి ప్రధాని మోదీ దీన్ని ప్రారంభిస్తారని మొదట్లో చెప్పారు. కానీ.. ఇప్పుడు రైల్వే మంత్రి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు. ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 428 కోట్లతో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా భవనం, సౌందర్య వంతమైన ముఖ్య ద్వారం నిర్మించారు. ఈ స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లు, లేడీస్ వెయిటింగ్ హాల్, పురుషుల వెయిటింగ్ హాల్,

వివరాలు 2లో

## రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

- సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు



## పెద్దపులి దాడిలో మహిళ మృతి



**ఆసిఫాబాద్, నవంబర్ 29:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధవులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు

వివరాలు 2లో



## ఇందిరమ్మ ఇళ్లపై సీఎం రేవంత్ సమీక్ష !

**/హైదరాబాద్, నవంబర్ 29:** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అధికారులతో సమావేశ మయ్యా రు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో గ్రామ కార్యదర్శి తో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని ముఖ్య మంత్రి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని.. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశిం చారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మిం చుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని, ఇందుకు అవస రమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,



- పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట
- రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం : మాజీ మంత్రి కేటీఆర్

## తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

**కరీంనగర్, నవంబర్ 29:** తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం

వివరాలు 2లో

## లగచర్ల భూసేకరణ నిలిపివేత

హైదరాబాద్, నవంబర్ 29: గిరిజన, దళిత పేద రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో రేవంత్ రెడ్డి సర్కార్ దిగొచ్చింది. లగచర్ల భూసేకరణను నిలిపివేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటనను ముందుగా పసిగట్టలేకపోవడం నిఘా వైఫల్యమేనన్న విమర్శలు వెల్లువెత్తాయి. లగచర్ల ఘటన అనంతరం అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నది. అర్ధరాత్రి వేళ రేవంత్ సర్కార్ అండతో పోలీసులు చేసిన దమనకాండతో రాష్ట్రం అట్టుడికింది. దీంతో బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. వారిని జాతీయ మానవ హక్కుల కమిషన్ దగ్గర వరకూ తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఆర్సీ దీనిపై విచారణ కూడా చేపట్టింది. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం.

## పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్, నవంబర్ 29: బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒక కేసును మాత్రం కొట్టివేయకుండా వదిలేసింది. లగచర్ల ఘటన నేపథ్యంలో బొంరాస్‌పేట పోలీసులు నరేందర్ రెడ్డిపై మొత్తం మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు శుక్రవారం ఉదయం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

## పెరిగిన చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 8.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 9.4 డిగ్రీలు, మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.5 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ప్రారంభానికి సిద్ధమైన చర్లపల్లి రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఎగువ తరగతి వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్, మొదటి అంతస్తులో కేఫ్టేరియా, రెస్టారెంట్, స్త్రీలు, పురుషుల కోసం విశ్రాంతి గదులు ఉంటాయి. స్టేషన్ ముఖద్వారానికి అత్యాధునిక లైటింగ్వ్యవస్థ ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యంలో.. రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12 రైళ్ల ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సిద్ధం అవుతున్నారు.

## పెద్దపులి దాడిలో మహిళ మృతి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. గత ఆదివారం కూడా మండలంలోని దాబా, బండకాస గ్రామంలో కోర్ డోబ్రాలొద్ది ప్రాంతంలో ఆవుల మందపై పులిదాడి చేసింది. ఈ దాడిలో ఒకఆవు మృతిచెందగా మరో రెండుఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బండకాస గ్రామానికి చెందిన పశువుల కాపరి సోయం బాబురావు ఆదివారం మధ్యాహ్నం గ్రామసమీపం లో పశువులను మేతకు తీసుకువెళ్లాడు.

# తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

(మొదటి పేజీ తరువాయి)

ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. "పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" అని ఖర్గే తేల్చి చెప్పారు."సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుఎవీ%) ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్‌ఫ్యూజన్‌లో పడ్డారు" అని ఖర్గే అన్నారు. "కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.

## మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు
- ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్
- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ

/హైదరాబాద్, నవంబర్ 29: తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు హాజరయ్యారు. జీవన్ రెడ్డి పోటీకి రెడీగా ఉంటే ఆయన పేరు హైకమాండ్ కు పంపిస్తామన్నారు అధ్యక్షుడు ముఖేష్ కుమార్. ఒకవేళ ఆయన పోటీకి ఆసక్తి చూపకుంటే మరో అభ్యర్థి ఎంపిక కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అప్పుడు సీనియర్ మంత్రులతో కలిసి ఓ కమిటీ వేస్తామన్నారు. ఈలోగా సాధ్యమైనంత ఎక్కువమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేలా ఆ జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జీవన్‌రెడ్డి 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది మార్చితో ఆయన పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీకి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం 42 అసెంబ్లీ సెగ్మెంట్‌లను కలిగి ఉంది. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించింది టీపీసీసీ.




# పెన్షన్ పంపిణీ లో నిర్లక్ష్యం

## తిరుపతి జిల్లా కలెక్టర్.....

**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా.** డిసెంబర్ నెల పంపిణీ చేయాల్సిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లు ఒక రోజు ముందుగానే సచివాలయ సిబ్బంది ద్వారా నవంబర్ 30 న (నేడు) లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ-జిల్లాలో 2,64,636 మంది లబ్దిదారులకు సుమారు రూ. 112.26 కోట్లు పంపిణీకి చర్యలు: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్-నవంబర్ 30 న (నేడు) ఉదయం 6గం.లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లు డిసెంబర్ నెలలో పంపిణీ చేయాల్సినవి సచివాలయ సిబ్బంది ద్వారా ఈ నెల నవంబర్ 30 ననే (నేడు) జిల్లాలో 2,64,636 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 112.25 కోట్లు పంపిణీ లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి చేయనున్నట్లు తెలుపుతూ పెన్షన్ల పంపిణీ ఉదయం 6గం. ల నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆలస్యం అయితే తప్పకుండా చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 2,64,636 మంది లబ్దిదారులకు సుమారు రూ. 112.25 కోట్లు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు మరియు డప్పు కళాకారులకు రూ. 3,000/- ల నుండి రూ. 4,000/- వరకు పెంచడమైనదని, అలాగే వికలాంగుల పెన్షన్ లు రూ. 3,000/- ల నుండి రూ. 6,000/- వరకు పెంచడమైనదని, డి ఎం హెచ్ ఓ పెన్షన్ లు రూ. 5,000/- ల నుండి రూ. 10,000/- వరకు పెంచడమైనదని, ఇందులో శాశ్వత వికలాంగులకు రూ. 5,000/- ల నుండి రూ. 15,000/- వరకు పెంచడమైనదని తెలిపారు. లిడిసెంబర్ 1న ఆదివారం సెలవు దినం ఉన్నందున ముఖ్యమంత్రి గారు సదరు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఒక రోజు ముందుగానే సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ లబ్ధిదారులకు ఈ నవంబర్ నెల 30 ననే (నేటి శనివారం) పంపిణీ చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఉదయం 6గం. లకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని, ఒక్క నిమిషం ఆలస్యం అయినా ఉపేక్షించేది లేదని, వంద శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. ఏదేని కారణంగా మిగిలిపోయిన వారికి డిసెంబర్ 2వ తేదీన మాత్రమే పంపిణి చేయాలని తెలిపారు. పెన్షన్ లబ్ధిదారులు అందరూ నవంబర్ నెల 30 న (నేడే) పెన్షన్ తీసుకోనవలెనని, బయట గ్రామాలకు వెళ్ళినవారు కూడా వారి గ్రామాలలో అందుబాటులో వుండి పెన్షన్ తీసుకొనవలెనని సంబంధిత మండల, సచివాలయ అధికారులు వారికి సమాచారం అందించి అందరూ అందుబాటులో ఉండేలా వారికి సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పెన్షన్ లబ్దిదారులు ఎవ్వరు సచివాలయ కార్యాలయానికి రావలసిన అవసరం లేదు అని తిరుపతి జిల్లా కలెక్టర్ వారు తెలిపారు. రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఒకేసారి మొత్తం చెల్లించాలని, పెన్షన్ తీసుకుంటున్న కుటుంబ యజమాని మరణిస్తే భార్యకు మరుసటి నెలలో వితంతు పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వ%శీ% ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. గత నవంబర్ నెల 1వ తేదీన పెన్షన్ తీసుకోని 637 మందికి ఈ నెల30 తేదీన రెండు నెలల మొత్తం (నవంబర్, డిసెంబర్'24) అందజేయబడుతుందని, వారికి సంక్షిప్త సందేశాలు, సమాచారం అందజేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత ఎంపిడిఓ లు, మునిసి పల్ కమిషనర్లు సదరు పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



# ములుగులో ఉద్రిక్తత

- బీఆర్ఎస్ జెండాలను తొలగించిన గ్రామ పంచాయతీ అధికారులు

ములుగు, నవంబర్ 29: ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడింది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరుకుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. వీళ్లకు పర్మిషన్లు ఉండవు, ఆంక్షలు ఉండవు. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు. తెలంగాణకు అడ్డం పడ్డోళ్లకు తెలంగాణలో చోటుంటది కానీ, రాష్ట్రాన్ని సాధించిన తొలి సీఎంకి చోటు లేదా అని ప్రశ్నిస్తున్నారు.

## కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది : ఎర్రబెల్లి దయాకర్‌రావు

హైదరాబాద్, నవంబర్ 29: కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.



# మహిళల ఐటిఐ కళాశాలను పరిశీలించిన చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఘట్కేసర్**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ లో అతి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న మహిళల ఐటిఐ కళాశాల ని పరిశీలించిన ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఈ సందర్భంగా చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ (హిందుస్తాన్ ఆరోనాటికల్ లిమిటెడ్ హైదరాబాద్) హెచ్ ఏ ఎల్ వారి ఆధ్వర్యంలో 7 కోట్ల రూపాయలతో ఘట్కేసర్ మున్సిపాలిటీ కేటాయించిన 3 ఎకరాల ప్రభుత్వ భూమిలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళ ఐటిఐ కళాశాల వచ్చే నెల 10వ తేదీ లోపు ప్రారంభించాలని నిర్ణయించుకొని కళాశాలలో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని, అదేవిధంగా చుట్టుపక్కల ప్రాంతం ఎలాంటి పిచ్చి మొక్కలు, చెత్త అలాంటివి లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే చిన్న చిన్న పనులు మొత్తం పూర్తి చేసి వచ్చే నెల నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధంగా కళాశాల ఉండాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిలుగురి గోపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శంకరయ్య డిటిఓ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ అనిల్, ఇంచార్జి సురేందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# అవినీతి వైసిపి నేతలకు జైలు తప్పదు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల........

**మూడు వేల ఎకరాలు కొట్టేశారు! అవినీతి వైసీపీ నేతలకు జైలు తప్పదు నాలుగు రోజుల్లో కొంత మంది అరెస్టు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**మన ప్రజాప్రతినిధి శ్రీకాళహస్తి.** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సుమారు మూడు వేల ఎకరాలను గత ఐదేళ్ల పాలనలో వైసీపీకి చెందిన వారు కొట్టేశారని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆరోపించారు. ఈ అవినీతి, అక్రమాలకు కారణమైన వైసీపీ నాయకులు, కార్యకర్తలకు జైలు జీవితం తప్పదని స్పష్టం చేశారు. మూడు నాలుగు రోజుల్లో కొంత మందిని అరెస్టు చేసే అవకాశముందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ, కొంత మంది రైతుల భూములను బలవంతంగా అక్రమించుకుని తమపై ఆన్ లైన్ లో నమోదు చేసుకున్నారనే విషయాలు విచారణలో వెలుగు చూశాయని తెలిపారు. ప్రభుత్వ శాఖ కార్యాలయాల్లో అక్రమాలకు పాల్పడిన, దౌర్జన్యాలతో ఇబ్బందులకు గురిచేసిన ప్రతి ఒక్కరూ జైలుపోక తప్పదన్నారు. ఎమ్మెల్యేగా అధికార పార్టీలోనున్న తాను తలుచుకుంటే రెండు నిమిషాలు పట్టదు మమ్మల్ని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన వారిపై కక్ష తీర్చుకోవడమని అన్నారు. ఈ విషయంలో మా పార్టీ వారు కూడా నాపై అసంతృప్తిగా ఉన్నారని తెలిపారు. ఇదే విషయాన్ని మా అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళితే వాళ్లు చేసిన పని మనం చేస్తే అందులో అర్థం ఏముంటుందని హితబోధ చేశారని చెప్పారు. నిజంగా ఆయన చెప్పిన విషయాలు అర్థం చేసుకుని వారిపై కక్ష సాధింపు చర్యలను ఉపసంహకరించుకున్నానని తెలిపారు. ఈ విషయాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలకు కూడా తెలిపి చట్టప్రకారం తప్పులు చేసిన వారు తప్పించుకోలేరనే విషయాన్ని వివరించినట్లు చెప్పారు. వైసీపీ నాయకత్వంలో ఎవరెవరు ఎక్కడెక్కడ తప్పులు చేశారో వారు జైలుకు వెళ్లబోతున్నారని తెలిపారు. చట్టం తనపని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో అభివృద్ధిని మరచి అక్రమార్జనే ధ్యేయంగా వైసీపీ పాలన నడిచిందన్నారు. దాని ఫలితంగా శ్రీకాళహస్తిలో అభివృద్ధి ఇరవై ఏళ్లు వెనకకు పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు దానిని సరిచేసుకుంటూ అభివృద్ధి బాట పట్టించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మరో నెల రోజుల్లో నియోజకవర్గం మొత్తం రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఒకే సారి కాకుండా కొద్దికొద్దిగా అభివృద్ధి పనులకు నిధులు తీసుకొస్తున్న విషయాన్ని వివరించారు. అభివృద్ధితో శ్రీకాళహస్తిని ఆదర్శవంతంగా నిలపడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# జువ్వాడి రత్నాకర్ రావు కంస్య విగ్రహ ఆవిష్కరణ...



**మనప్రజాప్రతినిధి//కోరుట్ల,** ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ నాయకులు వారు మాట్లాడుతూ...కోరుట్ల ప్రాంతానికి , ఉమ్మడి కరీంనగర్ జిల్లా కే కాకుండా యావత్ ఉమ్మడి రాష్ట్రానికి దేవాదాయ శాఖ లో కూడా అనేక సంస్కరణ తీసుకువచ్చే కార్యక్రమాలు చేపట్టారు అని మాజీ మంత్రివర్యులు కీ.శే జువ్వడి రత్నాకర్ రావు తో మాకు ఆత్మీయ అనుబంధం ఉందని,అనునిత్యం రైతుల గురించి ఆలోచించే ఆమహానుభావుడు రత్నాకర్ రావు అని అన్నారు. రైతుల అభివృద్ధి, ఏ పంటలు వేస్తే అధిక లాభాలు పొందుతారు వంటి ఎప్పుడు రైతుల గురించి ఆలోచించే గొప్ప నాయకులు రత్నాకర్ రావు అని, కొనియాడారు ఆయన పెద్దమనిషి , భౌతికంగ మన మధ్య లేనప్పటికీ వారి ఆలోచన విధానం, మనం ఆచరణలో పెట్టినప్పుడే అదే వారికి మనం ఇచ్చే ఘన నివాళి అని, అనునిత్యం రైతుల గురించి ఆలోచించే మహానుభావుడు రత్నాకర్ రావు అని సాగు తాగునీటి కోసం జువ్వడి రత్నాకర్ రావు కృషి చరిత్ర పుట్టలలో నిలిచిపోతుందని ఈ సందర్భంగా తెలిపారు..కోరుట్ల పట్టణానికి ఎంతగానో అభివృద్ధి చేసిన అలాంటి నాయకుని విగ్రహం ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, భువనగిరి ఎంపీ కిరణ్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కొండూరి రవీందర్ రావు, కున శ్రీశైలం, బొమ్మ శ్రీరామ్, జువ్వాడి రత్నాకర్ రావు తనయులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు, జువ్వాడి శేఖర్ రావు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, ఇబ్రహీంపట్నం, కోరుట్ల, మల్లాపూర్, మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆది



**మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల తేదీ, 29 ,నవంబర్** రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఇటీవల గడ్డి మందు తాగి శుక్రవారం రోజు మృతి చెందిన దుస వెంకటేష్ కుటుంబ సభ్యులను పరమర్శించిన వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోనరావుపేట మండల మార్కెట్ కమిటి చెర్మెన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్ల అధ్యక్షుడు జగనమోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, కొనరావుపేట మండల ఉపఅధ్యక్షులు బొమ్మన భాస్కర్ రావు కీసారి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల నాగబుషణం, నాగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మేకల స్వామి బాస నరసయ్య కొమ్ము నరసయ్య సూర ప్రశాంత్ అలవాల సంతోష్ జనార్ధన గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 10వ తరగతి పరీక్షల మార్పులు ఈ విద్యా సంవత్సరం నుండి అమలు చేయవద్దు

**విద్యార్థులు గందరగోళం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**
**జి పి ఏ స్థానంలో మార్కులు తీసుకొస్తే విద్యార్థుల మధ్య అసమానతలు ఉంటాయి**
**ప్రభుత్వం తన నిర్ణయాన్ని వాయిదా వేసుకోవాలి-ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈ సంవత్సరం పదవ తరగతిలో పరీక్షలలో కొన్ని మార్పులు చేస్తూ నిర్ణయం చేసింది. ఈ నిర్ణయం పబ్లిక్ పరీక్షలు 90 రోజుల ముందు నిర్ణయించడం వలన విద్యార్థులు తీవ్ర గందరగోళం చెందే అవకాశం ఉందని, ప్రభుత్వం పరీక్షల పద్ధతిలో ఎలాంటి నిర్ణయం తీసుకున్న వచ్చే అకాడమిక్ ఇయర్ నుండి నిర్ణయం తీసుకుంటే విద్యార్థులు ఆ రూపంలోనే ప్రిపేర్ కావడానికి అవకాశం ఉంటుందని, విద్యార్థులను పరీక్షల ముందు ఇలాంటి గందరగోళం సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అభిప్రాయపడుతుంది. మార్కులను తీసుకుని వచ్చి జిపిఎస్ ను రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మార్పుల వలన విద్యార్థులలో మార్కులలో అసమానతలు పెరిగే అవకాశం ఉంటుంది. మార్కుల వేటలో విద్యార్థులు పోటీపడి మార్కులు, ర్యాంకుల కోసం ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల చుట్టూ విద్యార్థులు వెళ్లే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం విద్యా సంస్థలు కూడా ఈ మార్కుల వేటలో నష్టపోయే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం విద్యారంగంలో గందర గోలపరిచే నిర్ణయాలు కాకుండా ఈ విద్యాసంవత్సరం ప్రాక్టికల్స్ కోసం ఎఫ్.ఏ వన్ ఎఫ్.ఏ టూ ఎస్ఏ వన్ పరీక్షలు రాసిన విద్యార్థులు ప్రిపేరయిన విద్యార్థులు ప్రస్తుతం ఎలా రాయాలో అనే గందరగోళానికి గురవుతున్నారు. కావున ఈ విద్యా సంవత్సరం ప్రస్తుతం నడుస్తున్న విధానంలోనే పరీక్షలు నిర్వహించి వచ్చే అకాడమిక్ నుండి పరీక్ష విధానంలో మార్పులు తీసుకుని రావాలని కోరారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ, గురుకుల వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని హాస్టల్స్, పాఠశాలలో భోజనలపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఎన్ బి ఎం ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కీసరలోని స్థానిక ఎన్ బి ఎం ఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల నుండి యూనివర్సిటీల వరకు మెరుగైన సౌకర్యాలు, వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు ప్రయివేట్, కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను అవలంభిస్తున్నాయని
తెలిపారు. విద్యార్థులకు సరిపడా వసతులు, సౌకర్యలు కల్పించాలని లేని పక్షంలో ఎన్ బి ఎం ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్

**ఎదురుగట్ల అజయ్ కి అభినందనల వర్షం**
**నేడు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో ఆత్మీయ కలయిక**



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,29 ,నవంబర్** గత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ పాలనలో లోపాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో వేములవాడ నియోజకవర్గానికి చెందిన చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన ఎదురుగట్ల అజయ్ పై స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభినందనల వర్షం కురిపించారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా ప్రభావం ప్రజలపై అధికంగా ఉండటంతో అదే స్థాయిలో రాజకీయ పార్టీల నాయకులు సోషల్ మీడియాను అందిన కాడికి విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీకి సంబంధించి కూడా ఎదురుగట్ల అజయ్ గత ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ విజయానికి కీలకంగా వ్యవహరించాడు. గత సార్వత్రిక ఎన్నికల్లో గల్ఫ్ దేశంలో ఉండి సోషల్ మీడియాలో చురుకుగా తనదైన పాత్ర పోషించిన అజయ్ ప్రస్తుతం గల్ఫ్ నుంచి తిరగొచ్చి తమ ప్రియతమ నేత ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే కావడంతో పాటు ప్రభుత్వ విఫ్ గా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించడంతో ఎంతో సంతోషంతో ఆయనను ఆత్మీయంగా కలుసుకొని తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఇతర పార్టీలకు కొరకరాని కోయ్యగా ఇతర పార్టీలకు ముచ్చెమటలు పట్టించిన అజయ్ ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసే విధంగా సోషల్ మీడియాని వినియోగించాలని ఆది శ్రీనివాస్ సూచించినట్లుగా తెలిపారు. ఈ ఆత్మీయ కలయికలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి న్యాత నవీన్ కాంగ్రెస్ పార్టీ యువ నేతలు తదితరులు పాల్గొన్నారు..

# దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్** తెలంగాణ స్వరాష్ట్ర సాధన సమరంలో అపూర్వమైన ఘట్టం రాష్ట్ర సాధనలో మలుపు తిప్పిన దీక్షా దివస్ ఆమరణ నిరాహార దీక్ష పూర్తయి 15 సంవత్సరాలు నిండిన సందర్భంగా మేడ్చల్ జిల్లా గండి మైసమ్మ కుత్బుల్లాపూర్ లో ఏర్పాటు చేసిన దీక్షా దివస్ కార్యక్రమానికి జెండా ఊపి పార్టీ శ్రేణులతో బయలుదేరిన ఉప్పల్ మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరియు మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ,కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జెన్ శేఖర్, గీత ప్రవీణ్ ముదిరాజ్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి, గొళ్లురి అంజయ్య వివిధ డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం మరియు బీసీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**మన ప్రజా ప్రతినిధి నాగల్ గిద్ద మండల్ నవంబర్/29/** నగల్ గిద్ద మండల పరిధిలోని కరముంగి గ్రామం లో నూతన సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం మరియు బీసీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి లి పాల్గొని అనంతరం గ్రామం లోని నూతనంగా ఏర్పాటుచేసిన నర్సరీనీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి గ్రామాలలోని రోడ్లను అద్వానంగా తయారుచేశారు గత ప్రభుత్వం చిన్నచిన్న గుంతలను కూడా పూడిక చేయలేరు కావున మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలకు రోడ్లను మరియు గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను అందించే గొప్ప కార్యక్రమం మా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నార ౯ ఈ కార్యక్రమంలో పాటిల్,విఠల్ రావు పాటిల్,అనిల్ పాటిల్, మాజీ సర్పంచ్లు,శ్రీకాంత్ %ఝుఖుఎం% ఛైర్మెన్, సచిన్ పాటిల్ అంబాజీ సంతోష్ మరియు మండల అధికారులు మరియు కరముంగీ గ్రామ ప్రజలకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ



**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలిలిఇందిరా మహిళా శక్తి యూనిట్ లు లాభ సాటిగా నడిచేలా చర్యలులి
కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ ఖమ్మంప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద నాణ్యమైన ఆహారం అందించాలని స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. కామేపల్లి మండలంలోని ముచ్చెర్ల, కొత్తలింగాల గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసిన నూడుల్స్ తయారీ, పౌల్ట్రీ, పండ్లకు సంబంధించిన మొదలగు యూనిట్లు, సింగరేణి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద గ్రామాలలో ఏర్పాటు చేసిన వ్యాపార యూనిట్లు లాభసాటిగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు తయారు చేసే నూడుల్స్, పౌల్ట్రీ మొదలగు అంశాలకు మంచి మార్కెట్ ఉండే విధంగా చూడాలని అన్నారు. సింగరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం స్వీకరించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం క్రింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదనీ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంద శాతం కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండపాక రుద్రేశ్వరాలయాన్ని సందర్శించిన మంత్రి పొన్నం





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్..** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్ధిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలోని శ్రీ రుద్రేశ్వరాలయాన్ని శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గురుకులాల్లో, ప్రభుత్వ హాస్టల్లో ఎక్కడైన ఫుడ్ ఫాయిజన్ జరిగితే దాన్ని రాద్ధా%శీ%తం చేస్తున్నారని, విద్యార్థులకు సంభందించిన ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజన్ జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఎక్కడైనా పొరపాట్లు జరుగుతున్నట్లు అనిపిస్తే ప్రతిపక్ష పార్టీలు మా దృష్టికి తీసుకురావాలని అంతేగాని హాస్టల్ల ముందుకు పోయి రాద్ధాంతం చేస్తే ఊరుకోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు, డిసిసి ప్రెసిడెంట్ తూముకుంట నర్సారెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంటలెక్చువల్ కమిటీ చైర్మన్ అనంతుల శ్యామ్ మోహన్, కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, కుకునూరు పల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూమి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార్క సతీష్ గౌడ్, నాయకులు మల్లికార్జున్, చిరంజీవి, కనక రాములు, సుదర్శన్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ కు రైతు వేదిక కు రండి పచ్చల రామమోహన్(మండల వ్యవసాయాధికారి )



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 29.** మహబూబ్ నగర్ లో గత రెండు రోజులుగా జరుగుతున్న రైతు విద్యా వైజ్ఞానిక ప్రదర్శన సదస్సు ముగింపు సందర్భంగా నేడు అనగా శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ రైతు సదస్సులో పాల్గొని రైతు రుణమాఫీ తదితర అంశాలపై మాట్లాడనున్న నేపథ్యంలో వేంసూరు మండల కార్యాలయాల సముదాయ%శీ% వెనుక భాగంలో గల రైతు వేదిక సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు చేస్తున్న మేలు ఉపన్యాసం వీక్షించే దానికి లైవ్ ప్రోగ్రాం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చూసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని,మండల రైతులు నేటి మధ్యాహ్నం 2 గంటలకు రావాలని మీడియా ద్వారా మండల వ్యవసాయాధికారి పచ్చల రామమోహన్ కోరారు.

## జనం-మనం ఫౌండేషన్ వారు మహా అన్నదానం. కార్యక్రమం నిర్వహించడం జరిగింది



**మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్లో నూతనంగా ఎర్పడిన జనం-మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ కె.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జనం-మనం ఫౌండేషన్ వారు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సందర్భంగా జనం-మనం ఫౌండేషన్ అధ్యక్షులు ఆదూరి సునీత ,ఉపాధ్యక్షులు ఎమ్.డి పసిద్దీన్ ,ప్రధాన కార్యదర్శి ఖంభంపాటి దాసు ,సహాయ కార్యదర్శి ఖంభంపాటి గాంధీ కి భోజనం అందజేసిన జనం-మనం ఫౌండేషన్ వారికి ఖమ్మం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ వారు సిబ్బంది.ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...
ఈ కార్యక్రమం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది.... పాల్గొన్నారు...

## ఏపీ సీఎం కి వీడ్కోలు పలికిన పలువురు ఎమ్మెల్యేలు........



**మనప్రజాప్రతినిధి ఏర్పేడు మండలం..**సిఎం సోదరుడు మరియు మాజీ ఎంఎల్ఏ రామ్మూర్తి నాయుడు కర్మ క్రియల ప్రక్రియలు పూర్తి చేసుకుని తిరుపతి జిల్లా పర్యటన ముగించుకుని తిరుగు పయణమైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతిరుపతి, నవంబర్ 29: నారావారి పల్లె నందు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మ క్రియల ప్రక్రియలు పూర్తి చేసుకుని నేటి శుక్రవారం ఉదయం 11.05 గం.లకు రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు ప్రయాణం అయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి సాదర వీడ్కోలు లభించింది.డిఐజి షిమోషి బాజ్ పేయ్, జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ , ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ శ్రీమతి నారపు రెడ్డి మౌర్య, జెసి శుభం బన్సల్, ఎంఎల్ఏలు చంద్రగిరి పులివర్తి నాని, శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి, సత్యవేడు కోనేటి ఆది మూలం, నగరి భాను ప్రకాష్, సూళ్లూరుపేట నెల వల విజయశ్రీ, పూతలపట్టు మురళి, ఎంఎల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ, శ్రీధర వర్మ, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవన భృతి ని అమలు చేయాలిని వినతి

### ౹వ్యవసాయ కూలీలకు జీవన భృతి కై డిసెంబర్ 2 న చలో కలెక్టర్ ముట్టడి




**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 29.** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, వ్యవసాయ కూలీలకు జీవన భృతి 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం జరిగింది. ఈ సందర్భంగా %ూఖూఖమీ% డివిజన్ అధ్యక్షులు గంటా శ్రీనివాస్ . మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రము లో 60 లక్షలకుపైగా వ్యవసాయ కూలీలు( వ్యవసాయం లో 55"/. శాతానికి పైగా) ఉన్నారు వ్యవసాయంలో యాంత్రాల వాడకం వల్ల వీరికి ఏడాది పొడవున వ్యవసాయ పనులు దొరకడం లేదు పనిదొరికిన దినాలలలో ఆదాయం తక్కువ గానే వస్తుంది దింతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని అన్నారు. కుటుంబ పోషణ భారంగా మారి కూలి వలసల వల్ల పిల్లలకు కనీస విద్యాఅందడం మృగ్యంగామారిందని అన్నారు. పుట్టిన పిల్లలు, 55'/,శాతం మహిళల్లో రక్త హీనతతో బాధపడుతున్నారు. వైద్యం, నిత్యవసర ఖర్చులు విపరీతంగా పెరిగినాయి గ్రామాల్లో పని దొరకక పట్టణాలకు వలస వెళ్లి అడ్డా కూలీలుగా వెళ్ళినా కూడ రోజు పని దొరకడం కష్టంగా ఉందని అన్నారు. నేటి ధరలకు కుటుంబం బ్రతకాలంటే నెలకు26000/-రూ" అవసరమని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.రాష్ట్రము లో కూలీలు బిక్షమెట్టుకుంటున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలిలను ఆడుకోవాలని ఆందోళనలు చేసిన సందర్భంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేత నేటి తెలంగాణ ముఖ్యమంత్రి అయినా శ్రీ రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో వ్యవసాయ కూలీలకు (కార్మికుల ) సంవత్సరానికి 12000 వేల జీవనాభృతి అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చింది. కానీ 300 రోజులు గడుస్తున్నా ఇంకా కూలీల భృతి ఇవ్వడానికి చేతులు రావడం లేదని దుయ్య బట్టారు జీవన భృతి అమలుకై డిసెంబర్2 న చలో కలెక్టర్ ముట్టడి తరలి రావాలని కార్మికుల కు పిలుపు నిచ్చారు రెక్కలు తప్ప ఆస్తులు లేని కూలీలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని త్వరితగతినా ఐడి కార్డులు ఇవ్వాలి. ఇతర రంగాలకార్మికులకు (బీడీ, గీత, చేనేత) ,ఇస్తున్నట్టు గా 2016/- జీవన భృతి అందించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో నాయకులు కే వెంకటేష్ సున్నం కృష్ణ, సున్నం రాజారావు, కందిమల్ల ప్రసాద్ నెక్కొండ అలివేలు పాల్గొన్నారు

# టాలెంట్ టెస్ట్ లో ర్యాంకులు సాధించిన జడ్పిహెచ్ఎస్ దిర్శించర్ల విద్యార్థులు



**నేరేడుచర్ల,నవంబర్ 29 ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):** విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జడ్పీహెచ్ఎస్ దిర్శించర్ల విద్యార్థులు సెకండ్ ర్యాంకు సాధించిన విద్యార్థులు డి. ప్రణవి, ఎస్కె ఆస్మా,ఎస్కె జయనాభి లను మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన పుట్లూరి సత్యనారాయణ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్పిహెచ్ఎస్ దిర్శించర్ల పాఠశాల విద్యార్థులు మండల,జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో మండలంలో ఫస్ట్, జిల్లాలో సెకండ్ ర్యాంక్ సాధించడం విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగిందన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు మంచి ర్యాంకులను సాధించాలని కోరారు. శుక్రవారం జిల్లాస్థాయి గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులు డి.ప్రణవి, ఈ లక్ష్మీ తేజశ్రీ లను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వి. శ్రీనివాసరావు, జై.శ్రీనివాస్, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఏ.అశోక్ కుమార్,ఎన్.విజయకుమార్, నూర్జహాన్, బి. శ్రీనివాస్, సైదా బి,జి.శ్రీనివాస్, నెల్సన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణిత ప్రతిభా పరీక్ష విజేతలకు మెమోంట్లు ప్రధానం




**నేరేడుచర్ల,నవంబర్ 29 ( మన ప్రజాప్రతినిధి దినపత్రిక ):** తెలంగాణ గణితఫోరం ఆధ్వర్యంలో డిసెంబర్ 22న గణిత మేధావి రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలోని పదవ తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్షను శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు దశరథ మెమోరియల్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలో ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమ ద్వితీయ స్థానాలను దిర్శించర్ల హైస్కూల్ విద్యార్థినులు డి. ప్రణవి, లక్ష్మీ తేజశ్రీలు సాధించగా తృతీయ స్థానాన్ని నేరేడుచర్ల హైస్కూల్ విద్యార్థిని ఎస్.కె నజీమా సాధించింది. తెలుగు మీడియం నుండి ప్రథమ, ద్వితీయ స్థానాలను మేడారం హైస్కూల్ విద్యార్థినులు ఎం.శాలిని,ఎల్. హారిక సాధించగా తృతీయ స్థానాన్ని దాచారం హై స్కూల్ విద్యార్థిని పి. సాత్విక సాధించింది. వీరు వచ్చే నెల 11న కోదాడలో జరిగే జిల్లాస్థాయి ప్రతిభ పోటీ పరీక్షలో పాల్గొంటారు. విజేతలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఈఓ పి.సత్యనారాయణరెడ్డి,హెచ్ఎం బట్టు మధు ప్రశంసా పత్రాలు, మోమెంటోలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత మేధావి రామానుజన్ ను స్ఫూర్తి గా తీసుకొని విద్యార్థులు గణితశాస్త్రంలో రాణించాలని కోరారు. కార్యక్రమంలో మండల గణితఫోరం అధ్యక్షుడు సురేందర్, కార్యదర్శి కె. వెంకటేశ్వరరావు, గణిత ఉపాధ్యాయులుకె. వెంకటరెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి, ఎం. అశోక్, టి. లక్ష్మీనరసింహారావు, రషీద్ ఖాన్, నరసింహారావు, బాలు, యాదగిరి,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనులు ప్రారంభం.... ఎమ్మెల్యే పులిపర్తి నాని కి కృతజ్ఞతలు....





**మన ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.** తిరుచానూరు - పూడి మధ్యలో పాడిపేటలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం ప్రభుత్వానికి కృతజ్ఞతలు.
తిరుచానూరు - పూడి మధ్యలోని పాడిపేట గ్రామానికి ప్రధాన సౌకర్యం కావలసిన సిమెంట్ రోడ్డు పనులు ఇటీవల ప్రారంభమైన విషయం సంతోషకరంగా చెప్పుకోదగినది. ఇందుకు ప్రభుత్వానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సందర్భంగా నాలుగు ముఖ్యాంశాలు చెబుతున్నాము.ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధత. పాడిపేట గ్రామ ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌కు స్పందిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గ్రామ అభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుంది.
రవాణా సౌకర్యాల మెరుగుదల సిమెంట్ రోడ్డు వేయడం వల్ల గ్రామస్థులకు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది. గ్రామాలు, పట్టణాలతో అనుసంధానం మరింత సులభమవుతుంది.
ఆర్థిక అభివృద్ధికి దారులు రోడ్డు పనులు పూర్తయ్యాక పాడిపేట వంటి గ్రామాలలో వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుంది. ఇది గ్రామ అభివృద్ధి వైపునకు కీలకంగా పనిచేస్తుంది.
ఎన్డీఏ కూటమి అభివృద్ధి దృక్పథం కేంద్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులు గ్రామ స్థాయిలోనూ తన ప్రభావాన్ని చూపిస్తున్నాయని ఈ ప్రాజెక్టు ద్వారా స్పష్టమవుతోంది. గతంలోఈ రోడ్డు కోసం చాలా ఏళ్ల నుంచి పాడిపేట పంచాయితీ సర్పంచ్ కూడా పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా కూడా ఫలితం దక్కలేదు. మన చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని చొరవతో రోడ్డు నిర్మాణానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రోడ్డు కార్యక్రమం మొదలైనందుకు పాడిపేట అప్పలాయగుంట ప్రయాణం చేసే ప్రజలందరూ కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తు మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగుతాయని తెలుగుదేశం పార్టీ పాడిపేట పంచాయితీ ప్రధాన కార్యదర్శి పొన్నా రవికుమార్ ప్రకటనలో తెలియజేశారు.

## ముఖ్యమంత్రి పైన అసభ్య పోస్టులు పెడితే చర్యలు తప్పవు

### యువజన కాంగ్రెస్ మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్



**మన ప్రజాప్రతినిధి/ మానకొండూర్ తేదీ 29 డిసెంబర్** ఇల్లంతకుంట మండలంలో టిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ప్రజా ప్రభుత్వం పైన వాట్సాప్ గ్రూపులో కానీ సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన పోస్టులు పెట్టినందుకు వారి మీద చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోలిస్ స్టేషన్ కి వెళ్లి ఎస్సై గారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పైన నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి నరేష్, మైనార్టీ మండల అధ్యక్షుడు జమాల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం ఎల్లారెడ్డి,ఒగ్గు రమేష్,గొడుగు నర్సయ్య, కంకటి ప్రభాకర్,యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి అంతగిరి శ్రీనివాస్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయివర్మ,పల్లె శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడి షీటర్స్,హిస్టరీ షీటర్స్ పై నిరంతరం నిఘా ఉంచాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.,ఐపీఎస్.,



**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,29, నవంబర్**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో శుక్రవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ గారుఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.పోలీస్ శాఖ వినియోగిస్తున్నా సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ నేరాలపై నిఘా పెంచాల్సిన అవసరం ఉన్నదన్నారు.

**రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర పర్యవేక్షణ.**
వివిధ నేరాల్లో నిందుతులుగా ఉండి షీట్లు తెరువబడి వారు విధిగా పోలీస్ స్టేషన్ కి హాజరు కావాలని లేని పక్షంలో బైండోవర్ చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీషీటర్ల,హిస్టరీ షీటర్స్ ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు.